జాన్‌పహాడ్‌లో ఘనంగా గంధోత్సవం

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

పాలకవీడు, జనవరి 24: జాన్‌పహాడ్ దర్గా ఉర్సులో భాగంగా రెండో రోజైన శుక్రవారం గంధోత్సవం (ఉర్సే షరీఫ్) ఘనంగా నిర్వహించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మిర్యాలగూడెం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సమక్షంలో పూజలు నిర్వహించి అనంతరం గంధాన్ని ఎత్తుకొని ఊరేగింపు ప్రారంభించారు. దర్గాలో సైదులు బాబా సమాధుల వద్ద ప్రత్యేక చాదర్‌ను సమర్పించి ప్రార్థనలు నిర్వహించారు. డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తుతో 5 గంటల పాటు దర్గా నుంచి కల్మటితండా, జాన్‌పహాడ్, చెర్వుతండా గ్రామాల్లో గంధం ఊరేగింపు నిర్వహించారు. ఉర్సుకు భక్తులు భారీగా తరలిరావడంతో దర్గా పరిసరాలు జనసంద్రంగా మారాయి. మహంకాళీగూడెం పుష్కర్ ఘాట్ వద్ద కృష్ణా నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఉర్సులో డీఎంహెచ్‌ఓ కోటాచలం, ఆర్డీఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్ కాన్వాయ్‌కి ప్రమాదం

- సడన్ బ్రేక్ వేయడంతో 8 వాహనాలు పాక్షికంగా ధ్వంసం

వాహనాలు ఒకదానినొకటి ఢీకొన్న దృశ్యం

గరిడేపల్లి, జనవరి 24 : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాన్వాయ్ సడన్‌గా బ్రేక్ వేయడంతో వెనుక నుంచి వస్తున్న నాయకుల కార్లు స్వల్పంగా దెబ్బతిన్నాయి. ఈ సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో జరిగింది. పాలకవీడు మండలం జాన్‌పహాడ్‌లో జరిగే సైదన్న ఉర్సుకు వెళ్తున్న మంత్రి ఉత్తమ్‌ను కలిసేందుకు కాంగ్రెస్ పార్టీ గరిడేపల్లి మండల నాయకులు స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట ఆగారు. వారిని చూసిన మంత్రి ఆప మనడంతో డ్రైవర్ ఒక్కసారిగా బ్రేక్ వేశాడు. దాంతో కాన్వాయ్ వెనుక వస్తున్న కాంగ్రెస్ నాయకుల ఎనిమిది వాహనాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంలో అందరూ సురక్షితంగా బయటపడ్డారు. అనంతరం మంత్రి కాన్వాయ్ వెళ్లిపోవడంతో పోలీసులు వచ్చి ట్రాఫిక్‌ను తొలగించారు.

బాలికల రక్షణకు అనేక చట్టాలు

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి

మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి

సూర్యాపేట అర్బన్, జనవరి 24: బాలికల రక్షణకు అనేక చట్టాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి అన్నారు. శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా స్థానిక జ్యోతిబా పూలే పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి నర్సింహారావు, డీఎంహెచ్‌ఓ కోటాచలం, ప్రిన్సిపాల్ జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధం చేయాలి : డీఈఓ

విద్యార్థులకు నగదు బహుమతి అందజేస్తున్న డీఈఓ అశోక్

అర్వపల్లి, జనవరి 24: పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని డీఈఓ అశోక్ అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మాపురం హైస్కూల్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహించాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేకంగా బోధించాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థుల రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఆటలాడుతుండగా కాసేపు కూర్చొని తిలకించారు. ఈ సందర్భంగా కూర్చీలాటలో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కుంభం ప్రభాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'విద్యార్థినులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి'

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి సురేశ్

కోదాడ టౌన్, జనవరి 24: విద్యార్థినులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె.సురేశ్ అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కోదాడలోని బాలికల ఉన్నత పాఠశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. విద్యార్థినులు విద్యా హక్కు చట్టంతో పాటు తమ రక్షణ కోసం ఉన్న చట్టాల గురించి తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌కే.మూర్తి, ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, ఏపీపీ సిలివేరు వెంకటేశ్వర్లు, టౌన్ ఎస్ఐ రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు.
జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327009-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
మరిన్ని వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ: 9182777626	నల్లగొండ: 9182777635	దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059	సూర్యాపేట: 9182777630	భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059	కోదాడ: 9182777630	చౌటుప్పల్: 9182777638

గ్రామసభల్లో గందరగోళం

- జాబితాల్లో పేర్లు లేకపోవడంతో ప్రజల ఆందోళన
- అనర్హుల పేర్లు ఉండడంతో అధికారులపై ఆగ్రహం

నూతనకల్: అల్గునూరులో అధికారులను నిలదీస్తున్న రైతులు

కోదాడ రూరల్, జనవరి 24: రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంక్షేమాల పథకాల అర్హుల గుర్తింపునకు నిర్వహించిన గ్రామసభల్లో గందరగోళం నెలకొంది. జాబితాల్లో అర్హుల పేర్లు లేకపోవడం, అనర్హుల పేర్లు ఉండడంతో అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు న్యాయం చేయరా అని నిలదీశారు. మండలంలోని రెడ్లకుంట, నల్లబండగూడెం, బీక్యాతండా, రామలక్ష్మీపురంలో నిర్వహించిన గ్రామసభలు రసాభాసగా మారాయి. అర్హతలు ఉన్నవారివి కాకుండా అనర్హుల పేర్లు చదవడంతో ఒక్కసారిగా ప్రజాగ్రహం కట్టలు తెంచుకొని రామలక్ష్మీపురంలో టెంట్‌ను కూల్చారు. అధికారులపై ప్రజలు తిరగబడి అనర్హుల పేర్లు లా వచ్చాయని నిలదీశారు. ఒకానొక సమయంలో అధికారులపై దాడికి యత్నించడంతో భయంతో పంచాయతీ కార్యాలయంలోకి వెళ్లారు. విషయం తెలుసుకున్న రూరల్ సీఐ రజితారెడ్డి, ఎంపీడీఓ రాంచందర్‌రావు, ఎంపీఓ పాండురంగన్న చేరుకొని ప్రజలను శాంతింపజేశారు.

మఠంపల్లి: మండలంలోని వర్దాపురంలో గ్రామసభ రసాభాసగా జరిగింది. జాబితాలో పేదలకు చోటు కల్పించకపోవడంపై అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆత్మీయ భరోసా పథకంలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. దీంతో అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తాసీల్దార్ మంగా రాథోడ్ తెలిపారు.

మునగాల: మండల కేంద్రంతో పాటు కొక్కిరేణి, తిమ్మారెడ్డిగూడెం, జగన్నాథపురం, వెంకట్రామాపురం గ్రామాల్లో పోలీస్ పహారా నడుమ గ్రామసభలు నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో ఆత్మీయ భరోసా పథకంలో అర్హుల పేర్లు కాకుండా భూములు, ఉద్యోగాలు ఉన్నవారి పేర్లు ఎలా వచ్చాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కందిబండి సత్యనారాయణ అధికారులను నిలదీశారు. కాగా, అధికారులు సమాధానం చెప్పక ముందే కాంగ్రెస్ నాయకులు కలుగజేసుకొని మీకు సమాధానం చెప్పాల్సిన అవరం లేదని దురుసుగా ప్రవర్తించారు. సమావేశానికి వచ్చిన ప్రజలు కూర్చోవడానికి కనీసం సరిపడా కుర్చీలు కూడా వేయకపోవడంతో చెట్ల కింద నిలబడ్డారు. అధికారులు ఎవరినీ మాట్లాడనివ్వకుండా జాబితాలో పేర్లు చదివి సమావేశం ముగించారు.

పెన్‌పహాడ్: మండలంలోని నాగులపాటి అన్నారం, అనాజిపురం, చీదెళ్ల, భక్తళాపురం, గాజులమల్కాపురంలో గ్రామసభలు నిర్వహించారు. అనాజిపురంలో జాబితాలో తమ పేర్లు లేవంటూ పలువురు గ్రామస్తులు అధికారులను నిలదీశారు. చీదెళ్లలో అర్హులను రేషన్ కార్డులకు సెలెక్ట్ చేయలేదని అధికారులను ప్రశ్నించారు. అన్నారంలో అధికారులను నిలదీశారు. ఆయా కార్యక్రమాల్లో తాసీల్దార్ లాలునాయక్, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, ఏఓ అనిల్, ఏపీఎం అజయ్, ఏపీఓ రవి, అధికారులు పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్: మండలంలోని పాతర్లపహాడ్, ముక్కుడుదేవులపల్లి, ఏపూరు, రామోజీతండా, ఏపూరుతండా, మిడతనపల్లిలో గ్రామసభలు నిర్వహించారు. అర్హుల జాబితాలోతమ పేర్లు లేకపోవడంతో అధికారులపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఉపాధి హామీ పనులు చేయని వారి పేర్లు అర్హులుగా చేర్చారని మండిపడ్డారు. ఆయా కార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్, తాసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, ఎంపీడీఓ హసీమ్, ఎంఈఓ దారాసింగ్, వ్యవసాయ అధికారి దివ్య, అధికారులు పాల్గొన్నారు.

సూర్యాపేట టౌన్: జిల్లా కేంద్రంలోని 14, 37, 39, 41, 42, 44, 36, 43, 45, 46, 48వ వార్డుల్లో సభలను నిర్వహించారు. అధికారులు అర్హుల జాబితాను చదువుతున్న సమయంలో ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. అనర్హుల పేర్లు వచ్చాయని వాపోయారు.

తిరుమలగిరి: తిరుమలగిరి మున్సిపాలిటీలోని 13 వార్డులో సభ నిర్వహించారు. అర్హుల జాబితాలో తమ పేర్లు లేవని వార్డు ప్రజలు అధికారులను నిలదీశారు. అర్హత లేని వారి పేర్లు నమోదు చేశారని అన్నారు.

సూర్యాపేట రూరల్: మండలంలోని టేకుమట్ల, పిన్నాయిపాలెం, రామన్నగూడెం గ్రామాల్లో అధికారులను ప్రజలు నిలదీశారు.

చివ్వెంల: మండలంలోని మొగ్గయ్యగూడెం, జయరాంగుడి తండా, వాల్యాతండా, పులితండా, సేవాలాల్ తండా, పిల్లలజగ్గుతండాలో గ్రామసభలు నిర్వహించారు. ఆయా సమావేశాల్లో ఎంపీడీఓ సంతోశ్‌కుమార్, పీఆర్ ఏఈఈ రాహుల్, ఎంపీఓ దయాకర్, ఏపీఓ నాగయ్య పాల్గొన్నారు.

నాగారం: మండలంలోని డి.కొత్తపల్లి, పస్తాల, వర్దమానుకోట గ్రామాల్లో సభలు నిర్వహించారు. వర్దమానుకోటలో ప్రకటించిన ఆత్మీయ భరోసా పథకం జాబితాలో అర్హుల పేర్లు లేవని గ్రామస్తులు ఆరోపించారు. ఈ సభల్లో తాసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ కె.మారయ్య, ఏఓ కృష్ణకాంత్ పాల్గొన్నారు.

నూతనకల్: మండలంలోని అల్గునూరు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న డీఆర్‌డీఓ పీడీ, జడ్పీ సీఈఓ అప్పారావును సన్న వడ్లకు ఇప్పటి వరకు బోనస్ రాలేదని రైతులు నిలదీశారు. దీంతో ఆయన మాట్లాడుతూ.. గ్రామసభలో నాలుగు పథకాలపై చర్చ జరగాలని, బోనస్ విషయం మాట్లాడొద్దని రైతులకు తెలిపి వెంటనే వెళ్లిపోయారు.

హుజూర్‌నగర్ రూరల్: మండంలోని లక్కవరం గ్రామంలో జరిగిన గ్రామసభలో హుజూర్‌నగర్ డివిజన్ పంచాయతీ అధికారి యాదగిరి పాల్గొన్నారు.

తుంగతుర్తి: మండలంలోని వెంపటి, వెలుగుపల్లి గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో సంక్షేమ పథకాల అమలుపై అధికారులను నిలదీశారు.

అర్వపల్లి: మండలంలోని అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం, తిమ్మాపురంలో నిర్వహించిన సభల్లో జాబితాలో అర్హుల పేర్లు లేకపోవడంపై అధికారుల పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

నేరేడుచర్ల: నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 7,9, 14, 15 వార్డుల్లో సభలను నిర్వహించారు.

గరిడేపల్లి: మండలంలోని శీత్లాతండాలో జరిగిన గ్రామసభలో తాసీల్దార్ బండా కవిత పాల్గొని మాట్లాడారు.

అనంతగిరి: మండలంలోని చనుపల్లి, కృష్ణాపురం, మొగలాయికోట, గోండ్రియాల, కొత్తగూడెం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. ఆయా సమావేశాల్లో తాసీల్దార్ హిమబిందు, ఎంపీడీఓ సుష్మ, ఏఓ సతీశ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అర్వపల్లిలో..

చివ్వెంల: పిల్లల జగ్గుతండాలో..

మఠంపల్లి: వర్దాపురంలో తాసీల్దార్‌ను నిలదీస్తున్న ప్రజలు

మునగాలలో అధికారులను నిలదీస్తున్న బీఆర్ఎస్ నాయకుడు సత్యనారాయణ

పెన్‌పహాడ్: అనాజిపురంలో అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్తులు

తిరుమలగిరి మున్సిపాలిటీలోని 13వ వార్డులో ప్రజల ఆందోళన

మైనార్టీ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

సమావేశంలో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్

హుజూర్‌నగర్, జనవరి 24: బాలికలపై లైంగిక దాడికి పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మైనార్టీ పాఠశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. చట్ట ప్రకారం లింగ వివక్ష నేరమని తెలిపారు. గర్భస్థ శిశువు మగా, ఆడా అని నిర్ధారించకూడదని, అలాంటి చర్యలకు పాల్పడితే శిక్షార్హులన్నారు. కార్యక్రమంలో ఏజీపీలు రేణుకాదేవి, సురేశ్, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, రాఘవరావు, లక్ష్మారెడ్డి, యాదగిరి, అంజయ్య, రమణారెడ్డి, ప్రిన్సిపాల్ రెహానా బేగం తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ఆత్మకూర్.ఎస్: జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్, కేజీబీవీలో ఎంవీఎఫ్ ఆధ్వర్యంలో బాలికల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ దారాసింగ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ జ్యోతి, పోలీసు కళాబృందం సభ్యుడు అనుకు గురులింగం, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కేజీబీవీ టీచర్ స్నేహలత, ఎంవీఎఫ్ మండల ఇన్‌ఛార్జి వత్సవాయి లలిత తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ మండపం నిర్మాణానికి రూ.3 లక్షల విరాళం

నడిగూడెం: దాతలను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

నడిగూడెం, జనవరి 24: మండల కేంద్రంలోని కోదండ రామస్వామి ఆలయంలో నిర్మిస్తున్న కల్యాణ మండపానికి నడిగూడెం గ్రామానికి చెందిన వెంపటి అచ్చయ్య, నాగలక్ష్మమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు రామాంజనేయులు, వెంకటఅప్పారావు, కుమార్తె నాగరత్నకు మారి శుక్రవారం రూ.3 లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు భవిరిశెట్టి వెంకటరత్నం, ఉపాధ్యక్షుడు చెన్నూరి వెంకటేశ్వర్లు, కార్యదర్శి కొండ వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నగర సంకీర్తనకు రూ.30 వేలు..

కోదాడ రూరల్: మండలంలోని కాపుగల్లు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు దొంతగాని అప్పారావు శుక్రవారం గ్రామానికి చెందిన తిరుపతమ్మ అమ్మవారి దీక్షాస్వాముల నగర సంకీర్తనకు రూ.30 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో రాముడు, నాగయ్య, ఓర్సు గోపి, సతీశ్ పాల్గొన్నారు.

ఆలయంలో కొబ్బరికాయల విక్రయానికి వేలం

వేలం నిర్వహిస్తున్న అధికారులు

మేళ్లచెర్వు, జనవరి 24: స్థానిక స్వయంభూ శంభులింగేశ్వరస్వామి ఆలయంలో ఫిబ్రవరి 26 నుంచి మార్చి 2వ తేదీ వరకు మహాశివరాత్రి జాతర జరుగనుంది. జాతర సందర్భంగా కొబ్బరికాయలు, లడ్డు, పులిహోర విక్రయాల హక్కుతో పాటు కొబ్బరిచిప్పలు సేకరణకు బూరుగడ్డ ఆలయ ఈఓ లక్ష్మణ్‌రావు పర్యవేక్షణలో శుక్రవారం ఆలయ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించారు. కొబ్బరికాయలు అమ్ముకునే హక్కును నేరేడుచర్లకు చెందిన ఆవుల శ్రీనివాస్ రూ.2.80 లక్షలకు దక్కించుకున్నారు. రేవూరుకు చెందిన మిర్యాల నాగమణి లడ్డు, పులిహోర అమ్ముకునే హక్కును రూ. 3.35 లక్షలకు దక్కించుకోగా.. కొబ్బరిచిప్పల సేకరణను నల్లబండగూడెం గ్రామానికి చెందిన తోట మల్లికార్జున్ రూ.38 వేలకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి, రెనోవేషన్ కమిటీ చైర్మన్ శంభిరెడ్డి, సభ్యులు చందర్ రావు, శ్రీనివాసరావు, శంభయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ ప్రారంభం

గరిడేపల్లి, జనవరి 24: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌క్లబ్ కార్యాలయాన్ని తాసీల్దార్ బండ కవిత, ఎంపీడీఓ ఆర్.సరోజ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ పెండెం శ్రీనివాస్‌గౌడ్, గుగులోతు కృష్ణనాయక్, గుత్తికొండ ప్రమీలావెంకటరమణారెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసన్నకుమారి, ఏఈ సాయికృష్ణ, ఏపీఓ సురేశ్, యాకూబ్, కీసర నాగయ్య, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి పాల్గొన్నారు.

డ్రైవర్ల దినోత్సవం

కోదాడ టౌన్, జనవరి 24: కోదాడ ఆర్టీసీ డిపోలో శుక్రవారం డ్రైవర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ డ్రైవర్లను డిపో మేనేజర్ హర్ష సన్మానించారు. అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ, ఏఎంఎఫ్ చందర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

నేరేడుచర్ల: నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డ్రైవర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ డిపో ఆర్టీసీ డ్రైవర్లు దరిపల్లి సైదులు, ఎండీ.ఖాజా మియా, ప్రసాదరావు, ధర్మేందర్, రాంబాబును ఘనంగా సన్మానించారు. క్లబ్ జోన్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, యూసుఫ్, సైదిరెడ్డి, సత్యనారాయణ, క్రాంతికుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సోషల్ టాలెంట్ టెస్ట్‌లో ఆదర్శ పాఠశాల విద్యార్థి ప్రతిభ

సూర్యాపేట రూరల్, జనవరి 24: తెలంగాణ రాష్ట్రస్థాయిలో ఇటీవల నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్ట్‌లో మండలంలోని ఇమాంపేట ఆదర్శ పాఠశాల పదో తరగతి విద్యార్థి శ్రీధర్ మొదటి ర్యాంక్ సాధించినట్లు ప్రిన్సిపాల్ బీసు రమేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించినట్లు తెలిపారు.

డీఎస్పీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రికి లక్ష ఉత్తరాలు

తిరుమలగిరి, జనవరి 24: గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాల వద్ద రాజ్యాంగ గ్రంథాన్ని, డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని, విద్యాసంస్థల్లో రాజ్యాంగ పీఠికను చదివించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రం తిరుమలగిరిలో ధర్మసమాజ్ పార్టీ (డీఎస్పీ) ఆధ్వర్యంలో ముఖ్యమంత్రికి లక్ష ఉత్తరాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకుడు పేరాల శ్రీనివాస్, నాయకులు ఉడుగు రోహిత్, ఉదయ్, లింగరాజు, మహేష్, కందుకూరి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

వార్డు సిబ్బందికి సన్మానం

సిబ్బందిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ కౌన్సిలర్ సౌమ్యాజాని

సూర్యాపేట టౌన్, జనవరి 24: జిల్లా కేంద్రంలోని 23వ వార్డుకు చెందిన మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది, అంగన్‌వాడీలు, ఆర్పీలు, ఇతర సిబ్బందిని ఆ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ వల్దాస్ సౌమ్యాజాని శుక్రవారం ఘనంగా సన్మానించారు. స్థానిక రాజీవ్‌నగర్ బతుకమ్మ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. ఐదేళ్లుగా తనకు మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య, అంగన్‌వాడీ, ఆర్పీలు, ఇతర సిబ్బంది అందించిన సహకారం మరువలేనిదని అన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

ఉపాధ్యాయులతో విద్యార్థులు

హుజూర్‌నగర్, జనవరి 24: హుజూర్‌నగర్‌లోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులుగా, అధికారులుగా విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జయప్రద, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన

ఆత్మకూర్.ఎస్, జనవరి 24: మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థినులకు శుక్రవారం పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ దారాసింగ్ మాట్లాడుతూ.. బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డు, ఓటీపీ వివరాలు అపరిచితులకు చెప్పొద్దని సూచించారు. సైబర్ మోసాలపై 1930 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని వివరించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం వీరారెడ్డి, పాఠశాల ఎస్ఓ సరస్వతి, ఎంవీఎఫ్ అధికారి లలిత, కళా బృందం ఇన్‌ఛార్జి యల్లయ్య, విద్యార్థినులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలి : డీఎస్పీ

సూర్యాపేట అర్బన్, జనవరి 24: ప్రతి ఒక్కరూ ఉన్నంతలో ఇతరులకు సాయం చేయాలని సూర్యాపేట డీఎస్పీ రవి అన్నారు. జర్నలిస్టు సంఘం సహకారంతో శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంఏఎం పాఠశాలలో 100 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేసి మాట్లాడారు. పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. హెచ్ఎం యాకయ్య, కందుకూరి యాదగిరి, శ్యాంబాబు, నాగబాబు, దుర్గం బాలు, గౌసుద్దీన్, రవి, వెంకట్ గౌడ్, అనిల్ పాల్గొన్నారు.

'సభను జయప్రదం చేయాలి'

అభివాదం చేస్తున్న నాయకులు

కోదాడ టౌన్, జనవరి 24: ఎస్సీ వర్గీకరణ అమలు కోసం హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వహించనున్న 'లక్ష డప్పులు –వెయ్యి గొంతుకలు' సభకు ప్రతి మాదిగ జర్నలిస్టు తరలిరావాలని మాదిగ జర్నలిస్టు ఫోరం జాతీయ అధ్యక్షుడు దాస్ మాతంగి కోరారు. శుక్రవారం కోదాడలో